GVMC E-Newsletter



# GVMC *e-Newsletter*

*A Monthly e - News letter of Greater Visakhapatnam Municipal Corporation - October 2018*




**Commissioner Harinarayanan interacting with the officials and supervising the sanitary vehicles at 10th ward KRM Colony.**

## ఇంటింటి నుండి చెత్తను సేకరించండి

- కమిషనర్ హరినారాయణన్

- ప్రజలు చెత్తను రోడ్లపై వేయకుండా చూడండి
- డంపర్‌బిన్లు , కంపేక్టర్ బిన్లను ఎప్పటికప్పుడు ఖాళీ చేయండి
- సమ్మె కారణంగా ప్రజలు పారిశుధ్యానికి సహకరించాలి

జివియంసి పరిధిలో గత ఐదు రోజులుగా పారిశుధ్య కార్మికులు సమ్మె చేస్తున్నందున ప్రజలు చెత్తను ఎక్కడికక్కడ పారవేయకుండా డంపర్‌బిన్లు లో వేయాలని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. పదవ వార్డు కె.ఆర్.ఎమ్ కాలనీ ఎమ్.ఎస్.ఎఫ్-2 వద్ద వాహనాలు క్షేత్ర స్థాయిలో చెత్త సేకరణను మంగళవారం ఆయన పర్యవేక్షించారు. వీలైనంత వరకు పారిశుధ్య కార్మికులు విధులను నిర్వర్తించాలని కోరారు. సమ్మెలో లేని కార్మికులు డ్రైవర్లు పారిశుధ్యానికి సహకరించాలని పేర్కొన్నారు. రెండవ జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఇ.ఇ వెంకటి, డి.ఇ శ్రీనివాస్, కాంట్రాక్టర్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



***MLA East Velagapudi Ramakrishna Babu Laying Foundation stone to 2600 KL capacity New GLSR at asilmetta Reservoir Along With GVMC Commissioner Sri M Hari Narayanan.***

## ఏబిడిలో 24 X 7 వాటర్ సప్లయ్ పంపిణీ నెట్‌వర్క్ జి.ఎల్.యస్.ఆర్‌కు శంకుస్థాపన

- ఆశీల్‌మెట్ హైలెవెల్ వాటర్ వర్క్స్ ప్రాంతంలో

ఏరియా బేస్డ్ డెవలప్‌మెంట్ (ఏబిడి)లో 24 X 7 వాటర్ సప్లయి పంపిణీ నెట్‌వర్క్ జి.ఎల్.యస్.ఆర్‌కు తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామక్రిష్ణబాబు, జివియంసి కమిషనర్ హరినారాయణన్‌లు బుధవారం శంకుస్థాపన గావించారు. మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.86.40 కోట్లని, 2 సంవత్సరాలలో నిర్మాణాలు పూర్తి చేస్తారని పేర్కొన్నారు. మొత్తం నీటిసరఫరా కు నెట్‌వర్క్ 45.39 కి.మీటర్లని, 8410 నీటిసరఫరా కనెక్షన్లు అందజేస్తారని వెల్లడించారు. ప్రస్తుతం టి.యస్.ఆర్ మరియు సెవెన్‌హిల్స్ సిస్టమ్స్‌ను ఎనర్జీ ఎఫిషియంట్ పంపులను రీప్లేస్ చేసి పైపింగ్, వాల్వులు, మెకానికల్, ఎలక్ట్రికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్ పనులను స్కాడా (యస్.సి.ఏ.డి.ఏ) తో అనుసంధానించి నిర్వహించనున్నట్లు వివరించారు. 2600 కిలో లీటర్ల జి.ఎల్.యస్.ఆర్ ద్వారా ఆన్‌లైన్ క్వాలిటీ మోనిటరింగ్ ద్వారా నాణ్యమైన, పరిశుభ్రమైన త్రాగునీటి సరఫరాకు దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇ.ఇ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలను, పనులను అడ్డుకోవద్దు

- కమిషనర్ హరినారాయణన్

- ప్రజల ఆరోగ్యం, ప్రాణాలతో ఆటలాడవద్దు
- పరిశుభ్రతతోనే ఆరోగ్యం
- నాలుగవ జోన్ 39వ వార్డు తెన్నేటినగర్‌లో స్వయంగా పర్యవేక్షణ
- దుర్వాసన వస్తున్న చెత్తను బళ్ళలోకి తరలింపు
- అన్ని ఓపెన్ పోగులను క్లియర్ చేయించిన కమిషనర్
- కార్మికులకు వాస్తవ పరిస్థితి వివరణ

- చెత్తను రవాణా చేసే వాహనాలను, కార్మికుల పనులను అడ్డుకోవద్దని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. నాలుగవజోన్ 39వ వార్డుకు చెందిన తెన్నేటినగర్, మాధవధారలలో పేరుకుపోయిన చెత్త, దుర్గంధభూయిష్టంగా ఉన్న ప్రదేశాలను కమిషనర్ స్వయంగా పర్యవేక్షించి చెత్తను తొలగించారు. అక్టోబరు 4వ తేది నుండి 15 రోజులపాటు సమ్మె చేస్తున్న కార్మికులు వలన చెత్త పేరుకు పోయిందని, తాత్కాలిక కార్మికులతో చెత్తను ఎత్తించారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన కార్మిక నాయకులు, అవుట్ సోర్సింగ్ కార్మికులును కమిషనర్ ప్రజారోగ్యం, పారిశుధ్యం పరిశుభ్రత అవశ్యకత గురించి వివరించారు. అన్ని ఓపెన్ పోగులను దగ్గరుండి కమిషనర్ చెత్తను తరలించేలా పర్యవేక్షించారు.

అన్ని వార్డులకంటే నాలుగవ జోన్ 39వ వార్డు సమస్యాత్మకంగా ఉన్నందున తానే స్వయంగా పర్యవేక్షించవలసి వచ్చినట్లు పేర్కొన్నారు. కార్మికులకు వాస్తవ పరిస్థితి, పరిశుభ్రత, ఆరోగ్యపరిరక్షణ అంశాలపై వివరించారు.

పర్యటనలో అదనపు కమిషనర్ (ఫైనాన్స్) విజయమనోహర్, నాలుగవ జోనల్ కమిషనర్ రమణమూర్తి, ఏ.యం.ఓ.హెచ్ డా.మురళీమోహన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబు, స్థానిక నాయకులు సనపల వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**కమిషనర్‌కు అభినందించిన స్థానికులు :** తెన్నేటినగర్, మురళీనగర్‌కు చెందిన స్థానిక ప్రతినిధులు జివియంసి కమిషనర్ హరినారాయణన్‌ను పారిశుధ్యం, నగర అభివృద్ధిపట్ల చూపుతున్న చొరవను అభినందించారు.

## ప్లాస్టిక్ రహిత నగరంగా విశాఖపట్నం కోసం వివిధ చర్యలు

-కమిషనర్ హరినారాయణన్

- ప్లాస్టిక్ వాడకం తగ్గించి పర్యావరణ సమతౌల్యం కాపాడుట
- స్వచ్ఛభారత్ మిషన్ - స్వచ్ఛతేసేవ విధివిధానాల కనుగుణంగా
- 150వ గాంధీ జన్మ దినోత్సవ వేడుకలు - భారత్ మిషన్ -4 వ వార్షికోత్సవం విధానం ననుసరించి
- 50 మైక్రాన్స్ కన్నా తక్కువ ప్లాస్టిక్ వ్యర్థ తయారీదారుల నిషేధం

- మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ నందుగల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వ్యర్థ తయారు దారులను ప్రయోగాత్మకంగా నిషేధించుటకు మరియు సదరు ఉత్తర్వులను ఉల్లంఘించిన వారి వద్ద నుండి అపరాధరుసుం వసూలు మరియు చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు కమిషనర్ హరినారాయణన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్లాస్టిక్ వాడకం తగ్గించి పర్యావరణ సమతౌల్యం కాపాడుటకు, స్వచ్ఛ భారత్ మిషన్ - స్వచ్ఛతేసేవ విధి వాధానములననుసరించి మరియు 150వ గాంధీ జన్మదిన వేడుకలు, స్వచ్ఛభారత్ మిషన్ నాల్గవ వార్షికోత్సవ విధానం ప్రకారం 50 (ఏబై) మైక్రాన్ల కన్నా తక్కువ ప్లాస్టిక్ వ్యర్థాలు తయారీ, వాడుక నిషేధించినట్లు వెల్లడించారు.

## అన్ని వార్డులలో బయోమెట్రిక్ అమలుకు అంగీకారం

-కమిషనర్ హరినారాయణన్

- జివియంసి పరిధిలోని అన్ని వార్డులలో 22వ తేది సోమవారం నుండి బయోమెట్రిక్ అమలుకు అన్ని యూనియన్ల ప్రతినిధులు అంగీకారం తెలిపినట్లు కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. జివియంసి పారిశుధ్య కార్మిక సంఘాలు ప్రతినిధులతో శనివారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో మాదిరిగా సోమవారం నుండి బయోమెట్రిక్ అమలును ఉదయం, సాయంత్రం చేస్తారని వెల్లడించారు. అందుకు అవసరమైన ట్యాబ్‌లను అందజేసినట్లు వివరించారు.

సమావేశంలో సి.ఐ.టి.యు ప్రతినిధులు వెంకటరెడ్డి, సుబ్బారావులతోబాటు అన్ని సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి హాజరైనారు.

# స్వైన్‌ఫ్లూ వ్యాధిపట్ల ప్రజలను అప్రమత్తం చేయండి

-కమిషనర్ హరినారాయణన్

- పారిశుధ్యాన్ని పక్కాగా నిర్వహించండి
- జ్వరం సోకిన వారు డాక్టర్‌ను సంప్రదించాలి
- యం.యస్.ఎఫ్-1, యం.యస్.ఎఫ్-2 ల సందర్శన
- సోర్స్ సెగ్రిగేషన్ పై ఇంటింటికి వెళ్ళి తెలియజేయండి
- కంపోస్ట్ తయారీకి సన్నద్ధం కావాలి

- స్వైన్ ఫ్లూ వ్యాధిపట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. యం.యస్.ఎఫ్-1 నుండి శనివారం ఉదయం ఆయన అధికారులు, సిబ్బందితో సెట్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వైన్ ఫ్లూ పట్ల ప్రజలు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోనేలా చైతన్యవంతం చేయాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు, వైరల్ ఫీవర్స్ సమయంలో ఏక్టివ్, ప్యాసివ్ సర్వయిలెన్స్ ద్వారా తగ్గించగలిగి నట్లు అభిప్రాయపడ్డారు. అదేతరహాలో స్వైన్‌ఫ్లూ వ్యాధి సోకకుండా, ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలు చేతులను సబ్బుతో కడుగుకొనేలా చూడాలని పేర్కోన్నారు. దగ్గినా, తుమ్మినా నోటికి, ముక్కుకు గుడ్డ లేదా టిష్యూ పేపర్ అడ్డం పెట్టుకొనేలా తెలియజెప్పాలని సూచించారు. ఫ్లూ లక్షణాలున్నవారు ఇతరులకు ఒక మీటర్ దూరంలో ఉండాలని, జనసమూహం ఉన్న ప్రాంతాలకు వెళ్ళడం తగ్గించాలని పేర్కోన్నారు. కళ్ళు ముక్కు నోటిని తాకడానికి ముందు, తరువాత చేతులు సబ్బుతో శుభ్రపరచుకోవాలని సూచించారు. కరచాలనాలు, ఆలింగనాలు చేసుకోరాదని, వ్యాధి నివారణ కోసం హెూమియో మందు వాడినా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, వెంటనే వైద్యులను సంప్రదించాలని పేర్కోన్నారు. వ్యాధి సోకినపుడు ఎక్కువగా ద్రవపదార్థాలు, పోషకాహారాలు తీసుకోవాలని సూచించారు. 5 సంవత్సరాలలోపు పిల్లలు, గర్భిణీ స్త్రీలు , 65 సంవత్సరాలు పై బడిన వృద్ధులు, బ్రోంకైటిస్, హైపర్‌టెన్షన్, డయాబెటీస్, మూత్రపిండాల వ్యాధులు ఉన్నవారు, కాలేయవ్యాధులు ఉన్నవారు, అధిబరువు ఉన్న వారికి వ్యాధి సోకే అవకాశముందని పేర్కోన్నారు.

ఛాతివ్యాధుల ఆసుపత్రి, కింగ్‌జార్జి ఆసుపత్రి, పోర్ట్ గోల్డెన్ జూబ్లి ఆసుపత్రి, పోర్ట్ హెల్త్ అధారిటీ, స్టీల్‌ప్లాంట్ ఆసుపత్రి, రైల్వే ఆసుపత్రి, అనకాపల్లి జిల్లా ఆసుపత్రులలో స్క్రీనింగ్ సెంటర్స్ ఉన్నాయని తెలిపారు.

## నడకదారులు(ఫుట్‌పాత్) లను ప్రజలు వినియోగించుకోవాలి

-కమిషనర్ హరినారాయణన్

- రోడ్లు, రోడ్డు మార్జిన్లను పరిశుభ్రంగా నిర్వహించండి
- రహదారి విస్తరణకు ఆక్రమణలు లేకుండా చూడండి
- 19, 20, 27 వ వార్డులలో పర్యటన
- సింగ్ హొటల్ జంక్షన్ ప్రకాశరావు పేట వీధిని సక్రమంగా నిర్వహించండి
- ప్రజలు డోర్-టు-డోర్ ద్వారా చెత్తను అందజేయాలి

- ప్రజలు నడకదారులు (ఫుట్‌పాత్‌లు) వినియోగించుకోనేవిధంగా నిర్వహించాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటన సందర్భంగా వేమన మందిరం నుండి అపోలో ఆసుపత్రి, సెంట్రల్ పార్కు, ప్రకాశరావుపేటలలో సోమవారం పర్యటించి పలు సూచనలు చేశారు. సెంట్రల్ పార్కు ఎదురుగా నున్న ఫుట్‌పాత్‌లపై అధికంగా వెండర్స్ వ్యాపారాలు నిర్వహించడం, పరిశుభ్రత పాటించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం టాయిలెట్స్‌ను పరిశీలించారు. టాయిలెట్స్ చెడువాసన లేకుండా నిర్వహించాలని ఆదేశించారు. రోడ్లు, రోడ్ మార్జిన్లను పరిశుభ్రంగా నిర్వహించాలని పేర్కొన్నారు. రెడ్నం గార్డెన్స్ కాలువలులో సిల్ట్ తోలగించకపోవడం, ఓల్డ్ జైల్‌రోడ్‌లో రోడ్ మార్జిన్స్ సక్రమంగా నిర్వహించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సింగ్‌హొటల్ జంక్షన్, ప్రకాశరావుపేట , సి.యం.ఆర్. జివియంసి హై స్కూలు ప్రహరీని శుభ్రం చేసి మొక్కలు నాటాలని కోరారు. తదుపరి గ్రీన్ పార్క్ రోడ్, దసపల్లా ఎగ్జిక్యూటివ్ కోర్టు రోడ్డును పరిశీలించి రహదారి విస్తరణకు ఆటంకం లేకుండా చూడాలని జోనల్ కమిషనర్ చిట్టిబాబు, ఏసిపి సత్యనారాయణలను ఆదేశించారు. ప్రజలు డోర్-టు-డోర్ ద్వారా చెత్తను పారిశుధ్య కార్మికులకు అందజేసేలా అలవాటు చేయాలని పేర్కొన్నారు.

ఓపెన్/ వేకంట్ ల్యాండ్‌లను శుభ్రపరచడం ద్వారా వ్యాధులు వ్యాపించకుండా చూడాలని కోరారు.

పర్యటనలో మూడవ జోనల్ కమిషనర్ చిట్టిబాబు, ఏ.యం.ఓ.హెచ్ డా.సుధాకర్, ఇ.ఇ గణేష్‌కుమార్, డి.ఇ కుమారరాజు, ఏ.ఇ స్రవంతి, యస్.ఐలు శ్రీనివాస్, అప్పారావులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణలో స్వచ్ఛత ప్రతిబింబించాలి

-కమిషనర్ హరినారాయణన్

- రెండవజోన్ 14, 11 వార్డులలో క్షేత్రపర్యటన
- మైక్రో పోకేట్స్ ననుసరించి పారిశుధ్యం నిర్వహించండి
- ఓపెన్ పోగులు లేకుండా చూడండి
- డ్రెయిన్లలో చెత్త లేకుండా తొలగించండి
- అన్ని గృహాలకు యుజిడి కనెక్షన్లు ఉండేలా చూడండి
- అమృత్ పథకం అమలుకు చొరవచూపండి

- పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణలో స్వచ్ఛత ప్రతిబింబించేలా చూడాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటన సందర్భంగా రెండవ జోన్‌కు చెందిన 14వ వార్డు, 11వ వార్డులలో పర్యటించి పలు సూచనలు చేశారు. తొలుత 14వ వార్డు కార్యాలయాన్ని సందర్శించి హాజరు పట్టీని పరిశీలించారు. అనంతరం వార్డు పర్యటన సందర్భంగా మైక్రో పోకేట్స్ ననుసరించి పారిశుధ్యం నిర్వహించాలని సూచించారు. రహదారుల పరిశుభ్రత, కాలువలలో పూడిక లేకుండా చూడాలని , ఓపెన్ పోగులు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా డోర్-టు-డోర్ చెత్త విభజన, సేకరణ, సిబ్బంది వచ్చే సమయం, చెత్త సేకరణ వాహనం వచ్చే సమయాలను ప్రజలకు తెలియజెప్పాలని పేర్కొన్నారు.యుజిడి సక్రమంగా లేకపోవడం వలన రహదారిపై ప్రవహించి ఇబ్బంది పడుతున్నట్లు స్థానికులు తెలిపారు. అదేవిధంగా అన్ని గృహాలను యుజిడి పైపులైనుకు అనుసంధానించాలని ఆదేశించారు.

అమృత్ పథకం క్రింద వేస్తున్న త్రాగునీటి పైపులైన్లు త్రవ్వినపుడు ప్రస్తుతం ఉన్న త్రాగునీటి కనెక్షన్లు దెబ్బతినడం వలన నీటిసరఫరాకు అంతరాయం కలుగుతోందని స్థానికులు తెలుపగా యస్.ఇ వినయ్‌కుమార్, ఇ.ఇ మహేష్‌లకు కోళాయి కనెక్షన్లు దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

పర్యటనలో రెండవ జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఇ.ఇ వెంకటి, మహేష్, శానిటరీ సూపర్‌వైజర్ మణి, ఏసిపి నాయుడు, ఏసిఆర్ లక్ష్మి, డి.ఇ శ్రీనివాస్, ఏ.ఇలు శ్రీధర్, నాయుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నాయుడు, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## <u>నవంబరు 2 శుక్రవారం టౌన్‌ప్లానింగ్ ఓపెన్ ఫోరం</u>

- ఏసిపి రాజేశ్వరరావు

- జివియంసి ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాలులో

ప్రతి శుక్రవారం టౌన్‌ప్లానింగ్ ఓపెన్ ఫోరం నిర్వహించబడునని ఏసిపి రాజేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మున్సిపల్ పరిపాలన మరియు అర్బన్ డెవలప్‌మెంట్ ఉత్తర్వుల ననుసరించి టౌన్‌ప్లానింగ్ అధికారులు, లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్స్, బిల్డర్స్ మరియు సాధారణ ప్రజలు హాజరగుచున్నారు. సెప్టెంబరు 28 నుండి ప్రతి శుక్రవారం నిర్వహించే ఐదు ఓపెన్ ఫోరం సమావేశాలందు 63 సమస్యలు పరిష్కరించినట్లు పేర్కొన్నారు. ఇంకను 43 సమస్యలు పరిష్కరించవలసి ఉన్నది. ఏపిడిపియంయస్ (ఆన్‌లైన్ బిల్డింగ్ అప్లికేషన్) ద్వారా గృహనిర్మాణము, మల్టీప్లెక్స్‌లు, హైరైజ్ బిల్డింగ్ నిర్మాణం చేయు యజమానులు, సదరు నిర్మాణములకు ప్లాను తయారు చేయు మరియు ఆన్‌లైన్ బిల్డింగ్ అప్రూవల్ కొరకు దరఖాస్తు చేయు సమయమున (లాగిన్) నందు ఎదుర్కొనే సమస్యలు సంబంధిత అధికారుల దృష్టికి తెచ్చిన సత్వర పరిష్కార మార్గమును అప్పటికప్పుడు తెలియజేయుట జరుగుచున్నది.

కావున లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్లు, బిల్డర్స్, భవన నిర్మాణ యజమానులు మరియు సాధారణ ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవలసినదిగా తెలియజేయడమైనది.

## <u>సమ్మె కారణంగా చెత్తను సక్రమంగా నిర్వహించండి</u>

- కమిషనర్ హరినారాయణన్

- ప్రజలు, షాపుల యజమానులు, ఆర్.డబ్ల్యు.ఏలు చైతన్యవంతం కావాలి
- అన్ని డంపర్‌బిన్లు, కంపేక్టర్ బిన్లను రవాణా చేయండి
- డంపర్ బిన్ల క్రింద పరిశుభ్రంగా ఉండేటట్లు చూడండి
- రోడ్లపై చెత్త వేయకుండా శానిటరీ ఇన్‌స్పెక్టర్లు చూసుకోవాలి
- అవసరమైతే డంపర్‌బిన్లు, కంపేక్టర్‌బిన్ల ట్రిప్పులు పెంచండి
- ప్రజారోగ్య విభాగం విధులపై సమీక్ష
- సమ్మెను సమర్ధవంతంగా ఎదుర్కొందాం







<u>**విశాఖనగర పరిశుభ్రతలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి**</u>

- స్వచ్ఛ అంబాసిడర్, సి.యం.ఆర్ అధినేత మావూరి వెంకటరమణ

- స్వచ్ఛ సర్వేక్షన్ 2019 నిబంధనలు పాటించాలి
- తడి-పొడి చెత్త విభజన, సేకరణకు దోహదపడాలి
- ప్లాస్టిక్ రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దాలి
- ప్రజలు అవగాహన పెంపొందించుకోడానికే సిగ్నచర్ క్యాంపయిన్



**<u>విశ్రాంత జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలి</u>**

- అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి

- జివియంసిలో అనేక సంవత్సరాలు విధులు నిర్వర్తిస్తూ రిటైర్ అవుతున్న వారి విశ్రాంత జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా గడవాలని అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి ఆకాంక్షించారు. కాన్ఫరెన్స్ హాలులో రిటైరవుతున్న 5 మందిని బుధవారం ఆయన అభినందించి సన్మానించారు. జి కరుణాకరరావు శానిటరీ ఇన్‌స్పెక్టర్, డి.యాజులు, కె.సూరి పి.హెచ్ వర్కర్లు, జి.క్రిష్ణ పి.హెచ్.సి, కె.యల్లయ్య మజ్దూర్ రిటైర్అయ్యారు. అందరి విశ్రాంతజీవితం ఆరోగ్యంగా ఆనందంగా గడవాలని భగవంతుడు సంపూర్ణఆయురారోగ్యాలను ప్రసాదించాలని పేర్కొన్నారు. విధుల్లో చేరిననాడు పదవీవిరమణ తప్పదని తెలిపారు. జివియంసికి చేసిన సేవలు అభినందనీయంగా వెల్లడించారు.

రిటైర్ అయిన ఉద్యోగులకు శాలువ, మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా వారికి జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలిపారు.

Please Send Us Your Valuable Feedback to itadmn.gvmc@gov.in